GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 253 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 12-03-2025 | పేజీలు : 3

## ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు

### ఒకరికి ఉరి శిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు

**తొలిసారి స్పందించిన అమృత**

**టీ మీడియా, మార్చి 11,నల్గొండ :**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. పరువు హత్య కేసులో ఒకరికి ఉరి శిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై ప్రణయ్ భార్య అమృత తొలిసారి స్పందించారు.పరువు పేరిట జరిగే దారుణాలు ఆగుతాయని ఆశిస్తున్నా ఇన్నేళ్ల నిరీక్షణ తరువాత తమకు న్యాయం జరిగిందని అన్నారు. తన హృదయం భావోద్వేగాలతో నిండిపోయిందని, ఈ తీర్పుతో అయినా పరువు పేరిట జరిగే దారుణాలు ఆగుతాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. తన బిడ్డ పెరుగుతున్నాడని, అతడి భవిష్యత్తును తన మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మీడియా ముందుకు రాలేకపోతున్నట్లు ఆమె తెలిపారు. దయచేసి తమను అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన పోలీసు శాఖ, న్యాయవాదులు, మీడియాకి అమృత కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వానికి ఇచ్చిన టైం అయిపోయింది



- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పక్ష సమావేశం
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం

**టీ మీడియా ,మార్చి11, హైదరాబాద్ బ్యూరో :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్? హామీల అమలులో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో ప్రజల గొంతుకగా పని చేయాలని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో అప్పులు, ఆస్తుల గురించి వివరించిన కేసీఆర్? పదేళ్లలో బీఆర్ఎస్ రూ.4 లక్షల కోట్ల అప్పు చేసిందని అన్నారు. కాంగ్రెస్ 14 నెలల్లోనే రూ.1.5 లక్షల కోట్ల అప్పు చేసిందని, అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయట్లేదని, రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

**పార్టీ ఉపనేతలను నియమిస్తాం**


హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడో వంతు సమయం పూర్తయిందని, ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చామని, ప్రజల సమస్యలపై దూకుడుగా వెళ్లాలని కేసీఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. సాగునీటి నిర్వహణ విషయంలో ప్రభుత్వం విఫలమైందని, నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో పార్టీ ఉపనేతలను నియమిస్తామని అన్నారు.ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి : తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని, ప్రభుత్వ అవినీతి, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలని కేసీఆర్? పేర్కొన్నారు. బీఆర్ఎస్‌పై రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు నిందలను తిప్పికొట్టాలని, రైతుల సమస్యలు, మంచినీటి కొరతపై సభలో పోరాడాలని సూచించారు. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలని అన్నారు. గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై ప్రశ్నించాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని స్పష్ట చేశారు.

**ఉభయసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి**

మహిళలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలని, ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని కేసీఆర్? తెలిపారు. దళితబంధు నిలిపివేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, గొర్రెల పెంపకం, చేపల పంపిణీపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, ప్రజల కష్టాలపై ఉభయసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చెప్పారు

# రాజకీయ కక్షలు లేవు

- తప్పు చేస్తే మాత్రం తాట తీస్తా
- సీఎం చంద్రబాబు



**టి మీడియా, మార్చి 11, అమరావతి:**

సాంకేతికతను వినియోగించుకుని శాంతిభద్రతల్ని అదుపులో ఉంచుతాం – అసెంబ్లీలో పలు అంశాలపై మాట్లాడిన సీఎం చంద్రబాబు :ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయాలపై ఎప్పుడూ దాడి జరగలేదని, కానీ గత ప్రభుత్వ హయాంలో కర్రలు, ఆయుధాలతో దాడి చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అటవీ భూముల్ని కూడా అక్రమించేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడిందని సీఎం తెలిపారు. కానీ ఇప్పుడు భూ కబ్జాలు జరగకుండా కట్టుదిట్టమైన చట్టాన్ని తీసుకువచ్చామని వివరించారు.

**వారికి అదే చివరి రోజు**

శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సీఎం అన్నారు. ఈ విషయంలో డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ చేయిస్తున్నామని, నిందితులకు రెండు మూడు నెలల్లోనే శిక్షలు పడేలా కార్యాచరణ చేశామన్నారు. మహిళలపై అఘాయిత్యానికి పాల్పడే ప్రయత్నం చేస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం చేపట్టిందని సీఎం స్పష్టం చేశారు. 26 జిల్లాల్లో సైబర్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.వివేకా హత్య కేసు ఓ ఉదాహరణ: వివేకా హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు అనుమానాస్పదంగా చనిపోయారని, ఇప్పటివరకూ ఆరుగురు చనిపోయారని తెలిపారు. దీనిపై లోతుగా దర్యాప్తు జరగాల్సిందేనని అన్నారు. నేరస్థులు ఎలా మభ్యపెడతారు అన్నదానికి ఈ కేసు ఓ ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. వివేకా కుమార్తె పోస్టుమార్టం అడగకపోతే ఇది హత్యకేసుగా తేలేది కాదన్నారు. గుండెపోటు అని చెప్పిన టీ వీ లో నే గొడ్డలి పోటని వార్త ఇచ్చారని ఇంకా ఆ హత్య కేసును వైఎస్సార్సీపీ నేతలు తనకు ముడిపెట్టి దుష్ప్రచారం చేశారని చంద్రబాబు వాపోయారు. హత్యారాజకీయాలు లేకుండా 40 ఏళ్లుగా తాను రాజకీయం చేస్తున్నానని సీఎం స్పష్టం చేశారు


**.రాజకీయ ముసుగులో హత్యలు**

రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని సీఎం అన్నారు. సాంకేతికతను వినియోగించుకుని శాంతిభద్రతల్ని అదుపులో ఉంచుతామని, ఉదాసీనంగా ఉంటే కొందరు పేట్రేగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. కొందరు భావోద్వేగాలతో ట్రాప్?లో పడుతున్నారని ఇంకా ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపుతున్నారని అన్నారు. రాజకీయ ముసుగులో హత్యలు, నేరాలు, చేస్తే చూస్తూ ఊరుకోమని సీఎం హెచ్చరించారు.అత్యంత శక్తివంతంగా శక్తి యాప్: అత్యంత శక్తివంతంగా శక్తి యాప్?ను రూపొందించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆపదలో ఉన్నామని మొబైల్ కదిల్చినా శక్తి యాప్ యాక్టివేట్ అవుతుందని అన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ కూడా రికార్డు అవుతుందని తెలిపారు. అలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శక్తి యాప్?ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ సీఎం కోరారు. శక్తి యాప్?కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని తెలుగుదేశం క్యాడర్?కు కూడా సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం: గంజాయి, డ్రగ్స్?పై ప్రభుత్వం నిరంతరం యుద్ధం చేస్తుందని సీఎం అన్నారు. గత ప్రభుత్వం ఒక్కసారి కూడా దీనిపై సమీక్ష చేయలేదని అందుకే పరిస్థితులు విచ్చలవిడిగా మారిపోయాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కొంతమంది గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి మారిపోతున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపామని అందుకోసం ఈగల్ అనే ప్రత్యేక వ్యవస్థ తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దని సూచించారు. సరిహద్దుల నుంచి గంజాయి రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గంజాయి పండించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి గంజాయిని అంతం చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఎస్ఎల్‌బీసీ సొరంగంలో

# సహాయక చర్యలు

**-ఏడుగురి జాడ కోసం తీవ్రంగా శ్రమిస్తున్న సిబ్బంది**



**టీ మీడియా ,మార్చి11, నాగర్ కర్నూల్:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ మార్గంలో 18వ రోజు సహాయ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి రెస్క్యూ బృందాలు రక్షణ చర్యలను నిర్వహిస్తున్నాయి. కేరళ నుంచి ప్రత్యేకంగా క్యాడవర్ డాగ్స్‌తో తప్పిపోయిన ఏడుగురి జాడ గుర్తించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సొరంగ మార్గంలో సహాయ చర్యల తీరు ఎలా ఉంది. రోబోలను ఎలా వినియోగించబోతున్నారు ఏడుగురి జాడ కనిపెట్టడంలో పురోగతి ఏమైనా ఉందా అనే అంశాలపై

**రోబోలు రంగంలోకి**

ప్రస్తుతం లోకో రైలు 13.5 కిలోమీటర్ల వరకు చేరుకుంటుంది. అక్కడి నుంచి ఇంకో 500 మీటర్ల వరకు శిథిలాలను సిబ్బంది తొలగిస్తున్నారు. ఊటనీరు సహాయక చర్యలకు కొంత ఆటంకంగా మారుతోంది. అయినా షిఫ్టుల వారిగా శ్రామికులు పనిచేస్తూనే ఉన్నారు. టీబీఎం ముందు భాగానికి చేరుకునేందుకు, ఏడుగురి జాడ కనిపెట్టేందుకు రోబోలను సైతం సహాయ చర్యల్లోకి దించారు.

**టైగర్ కాగ్స్ ఏర్పాటు**

రోబోతో రోబోటిక్స్ బృందం కూడా సొరంగంలోకి వెళ్లింది. మొదటి షిఫ్ట్‌లో సొరంగంలోకి 110 మందితో కూడిన రెస్క్యూ టీం వెళ్లింది. సొరంగం పైకప్పు కుప్పకూలే అవకాశం ఉన్న చోట టైగర్ కాగ్స్ ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్తలతో సహాయక చర్యలు చేపట్టేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఊటనీరు వస్తున్నప్పటికీ డివాటరింగ్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఇన్నీ క్లిష్ట పరిస్థితుల మధ్య కార్మికులు భోజనం కూడా అక్కడే చేసి షిఫ్టు అయ్యేవరకు పనిచేస్తున్నారు.

### ఇండ్ల నిర్మాణానికి

## గ్రీన్ ఛానల్‌లో నిధులు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మిగతా 3లో..

### పైకే గేటెడ్ కమ్యూనిటీలు

## లోపల 'ఛీ'

**అనిపించే పనులే**

మిగతా 3లో..

# స్టాక్ మార్కెట్లపై ట్రంప్ ఎఫెక్ట్



### రూ.349 లక్షల కోట్లు ఆవిరి

**టి మీడియా, మార్చి 11, ఢిల్లీబ్యూరో :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో అగ్రరాజ్యంలో మదుపరుల సంపద నిలువునా కరిగిపోతోంది. టారిఫ్‌లు, ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత, పొదుపు పేరుతో ఖర్చులకు విధిస్తున్న పరిమితులు మార్కెట్లను కుంగదీస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్లు గత 20 రోజుల్లో ఏకంగా రూ.349 లక్షల కోట్లు మేర నష్టపోయాయి. ఆ మొత్తం విలువ యూకే, ఫ్రాన్స్ జీడీపీల కంటే అధికమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

**ఇదే తొలిసారి**

20 రోజుల వ్యవధిలోనే అమెరికా స్టాక్ మార్కెట్లు 4 ట్రిలియన్ డాలర్లను కోల్పోయాయి. టారిఫ్‌లతో అమెరికాకు ఒనగూరే ప్రయోజనం మాటెలా ఉన్నా అగ్రరాజ్యం ఆర్థిక మాంద్యంలోకి జారిపోయే ప్రమాదం ఉందనే ఆందోళనలు మార్కెట్ పతనాన్ని నిర్దేశిస్తున్నాయి. ఆఖరికి మాంద్యం వచ్చే అవకాశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా తోసిపుచ్చకపోవడం వల్ల మదుపరులు నమ్మకం కోల్పోతున్నారు. ఫిబ్రవరి 19న జీవితకాల గరిష్ఠస్థాయిని తాకిన ఎస్అండ్‌పీ 500 సూచీ అప్పటి నుంచి ఇప్పటివరకు 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈస్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి.

**టెస్లా షేర్లపై ప్రభావం**

మార్కెట్ పతనంలో టెక్నాలజీ షేర్లే ఎక్కువగా నష్టపోతున్నాయి. ఎన్‌విడియా సోమవారం 5.1శాతం విలువను కోల్పోయింది. ట్రంప్‌కు సన్నిహితుడు, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనమైంది. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. అధ్యక్షుడితో స్నేహం తనకు కలిసి వస్తుందని మస్క్ భావిస్తే ఆయన కంపెనీ ఇప్పుడు నష్టాల్లోకి జారుకుంటోందని నిపుణులు చెబుతున్నారు. టెస్లా కార్లకు అమెరికాలోని కాలిఫోర్నియాలో మంచి డిమాండ్ ఉంది. ఇప్పుడు అక్కడ కూడా

మిగతా 3లో..

### డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా

# స్టాలిన్ పోరు

**- కలిసి రావాలని 6 రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం**

**టీ మీడియా ,మార్చి11, చెన్నై:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ పోరును ముమ్మరం చేస్తున్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చాలా అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపిస్తున్నారు. అందుకే ఆయా రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకురావడం కోసం స్వయంగా రంగంలోకి దిగారు. మార్చి 22న చెన్నైలో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని కోరుతూ 6 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలకు ఆహ్వానం పంపుతున్నారు.మార్చి 5న చెన్నైలోని తమిళనాడు సచివాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో 58 పార్టీలు పాల్గొన్నాయి.

అందులో వివిధ తీర్మానాలు ఆమోదించారు. డీలిమిటేషన్ వల్ల ప్రభావితమయ్యే రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. అందుకే స్టాలిన్ వివిధ రాష్ట్రాల సీఎంలకు, ముఖ్య రాజకీయ నేతలకు తమ మంత్రుల ద్వారా ఆహ్వానం పంపుతున్నారు.

**స్వయంగా లేఖలు**

మిగతా 3లో..



# ఎల్ఆర్ఎస్‌లో గందరగోళం

- క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితులు
- పూర్తి స్థాయిలో ఛార్జీల వసూలు

**టి మీడియా, మార్చి 11, హైదరాబాద్ బ్యూరో :**
అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి భవిష్యత్తు అవసరాల కోసం వదిలిన ఖాళీ స్థలానికి చెల్లించాల్సిన ఛార్జీల్లో ప్రొరేటా విధానంపై గందరగోళం నెలకొంది. దీని ప్రకారం ఓపెన్ స్పేస్ ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ విధానం ప్రకారం ఎలాంటి మినహాయింపు ఇవ్వకుండా పూర్తి స్థాయిలో ఛార్జీలు తీసుకుంటున్నారు. కొందరు దరఖాస్తుదారులు సైతం దీన్ని పరిగణలోకి తీసుకోకుండా మొత్తం 14 శాతం ఛార్జీలు చెల్లిస్తున్నారు.



### స్థలం వదలట్లేదు

ఈ నెల 31లోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 2020, ఆగస్టు 26కు ముందు ఉన్న పంచాయతీ లేఅవుట్లకు మాత్రమే ఈ అవకాశం కల్పించారు. ఇలాంటి లేఅవుట్లలో కనీసం 10 శాతం ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయి ఉండాలనేది నిబంధన. ఎల్ఆర్ఎస్ రుసుముతో పాటు 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలు చెల్లించాలి. నిబంధన ప్రకారం ప్రతి లేఅవుట్‌లో పది శాతం ప్రజా అవసరాల కోసం స్థలాన్ని వదలాలి. అక్రమ లేఅవుట్లలో మాత్రం చాలా వరకు వదల్లేదు. వీటికి కూడా అదనంగా 14 శాతం ఛార్జీలు వసూలు చేస్తున్నారు. కొందరు పది శాతానికి బదులు ఐదు శాతమే వదిలేశారు. దీని ప్రకారం ఐదు శాతానికే ఓపెన్ స్పేస్ ఛార్జీలు వసూలు చేయాలి. ఇందుకు విరుద్ధంగా 14 శాతానికి తీసుకుంటున్నారు. దరఖాస్తుదారులకు సైతం అవగాహన లేక మొత్తం ఫీజులు చెల్లిస్తున్నారు.

### ఆటోమాటిక్‌గా ఫీజు జనరేట్

ఒక్క హెచ్ఎండీఏలోనే 3.2 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. చెరువులు, ఇతర నీటి వనరులకు 200 మీటర్లలో దూరంలో ఉన్న లేఅవుట్లను విడదీసి రెవెన్యూ, ఇరిగేషన్ విభాగాలకు పంపి పరిశీలిస్తున్నారు. వివాదాలు లేని ప్లాట్లకు ఆటోమేటిక్‌గా ఫీజు జనరేట్ కావడంతో చాలామంది ముందుకొస్తున్నారు. ఫీజులు చెల్లింపు ప్రక్రియ చురుగ్గా నడుస్తోందని అధికారులు చెబుతున్నారు. ఫీజు చెల్లింపు తర్వాత రసీదు లేదా ఇతర వివరాలు ఏవీ వినియోగదారులకు ఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్‌లో కనిపించకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కట్టిన డబ్బులు ప్రభుత్వానికే వెళ్తున్నాయో లేదో తెలియడం లేదని వాపోతున్నారు. ఫీజు చెల్లిస్తే ఆన్‌లైన్‌లోనే ప్రొసీడింగ్స్ ఇస్తామని అధికారులు అంటున్నారు.

## నిషేధిత జాబితాలో హయగ్రీవ భూములు

- కలెక్టర్ ఉత్తర్వులు

**టి మీడియా, మార్చి 11,విశాఖపట్నం :**
విశాఖలోని ఎండాడలో ఉన్న హయగ్రీవ భూములను నిషేధిత జాబితాలో చేరుస్తూ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 22ఏ నిషేధిత జాబితాలో చేర్చుతూ ఉత్తర్వులు జారీ చేశారు. భూముల రిజిస్ట్రేషన్ జరగకుండా ముందస్తుగా వాటిపై చర్యలు తీసుకున్నారు.ఎండాడలో హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ సంస్థకు గతంలో ప్రభుత్వం భూములు



కేటాయించింది. అయితే ఈ భూములను నిర్దేశించిన అవసరాలకు వినియోగించకపోవడంతో ప్రభుత్వం భూ కేటాయింపులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎండాడలోని 12.51 ఎకరాల భూముల్లో రెవెన్యూ శాఖ బోర్డులు పెట్టింది. విశాఖ జిల్లా కలెక్టర్ పేరిట వీటిని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ఆ భూములను నిషేధిత జాబితాలో చేర్చుతూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.సీఎం, డిప్యూటీ సీఎం చిత్తశుద్ధికి నిదర్శనం: హయగ్రీవ భూములను నిషేధిత జాబితాలో చేర్చిన సందర్భంగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కలిశారు. హయగ్రీవ ఫామ్స్ అండ్ డెవలపర్స్ భూముల రద్దును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. భూముల చుట్టూ కంచె వేసి కాపాడాలని కలెక్టర్?ను మూర్తియాదవ్ కోరారు.

**ఇదీ కేసు :** హయగ్రీవ సంస్థ విశాఖలో వృద్ధాశ్రమం, అనాథశరణాలయం నిర్మిస్తామని గతంలో ప్రభుత్వం నుంచి రాయితీపై భూములు తీసుకుని హయగ్రీవ సంస్థ 2008లోనే భూకేటాయింపులు పొందినప్పటికీ అక్కడ నిర్మాణాలు కానీ ప్రాజెక్టులు కానీ చేపట్టలేదు. పైపెచ్చు ఆ స్థలాన్ని దుర్వినియోగం చేస్తూ సంబంధిత భూముల్లో విలసవంత భవనాలు, విల్లాలు నిర్మించినట్లు జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు.దీనిపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం అక్రమాలు జరిగినట్లు నిర్ధారించింది. నిర్దేశించిన అవసరాలకు వినియోగించకపోవడంతో భూములను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు విశాఖ కలెక్టర్ పేరిట బోర్డులు పెట్టారు. భూములు ప్రభుత్వానికి సంబంధించినవని ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు.

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,మార్చి11, ఆత్మకూరు :**
మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు అమరచింత మండలంలో గల స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 52 మందికి కల్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అంతకుముందు అమరచింత మండలంలోని చంద్రఘడ్ ఎత్తి పోతల పథకాన్ని సందర్శించి చంద్రఘడ్ ఎత్తి పోతల పథకం మరమ్మత్తులో భాగంగా సుమారు 25 లక్షల రూపాయలతో నూతన స్టాటర్స్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన లిఫ్ట్ రైతులు. అనంతరం ముస్తీపురం గ్రామంలో కోటి 30 లక్షల వ్యయంతో ఎనర్జీఎస్ నిధుల నుండి గ్రామంలో సిసి రోడ్లు వేయనున్నారు . టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్,నల్లగొండ శ్రీను, వెంకటనర్సింహారావు, మనివర్ధన్ రెడ్డి, బంగారు భాస్కర్, రాఘవేందర్ గౌడ్, రఫీ, మహేందర్ రెడ్డి, ముని, సత్తన్న తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు



## సీఎం సహాయనిధి గొప్పవరం

- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 11, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు పెద్దనాన్న వీరాస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 4,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్ - ఎల్ వో సి మంజూరి పత్రాలను వీరబాబుకి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు , ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య పనులను పరిశీలించినస్పెషల్ ఆఫీసర్

**టీ మీడియా, మార్చి 11, మేడ్చల్ :**
స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మంగళవారం రోజు దుండిగల్ మున్సిపాలిటీ, స్పెషల్ ఆఫీసర్ వి సాయినాథ్ , మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నందు పారిశుద్ధ్య పనులను పరిశీలించినారు, రోడ్లకు ఇరువైపులా చెత్త కుప్పలు లేకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, కాళీ ప్రదేశాలలో గార్బేజి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, సూచించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా కిరాణాషాపులు హోటల్స్, రెస్టారెంట్లు లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్, 120 మైక్రోన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వాడవద్దని, వివరించినారు, ఈరోజు సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా, దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హోటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య,రామచందర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్ప్ డెస్క్‌ని పరిశీలించిన మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్

**టీ మీడియా, మార్చి 11, మేడ్చల్:**
దుండిగల్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ వి సాయినాథ్ , ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ని పరిశీలించినారు, ముఖ్యంగా మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసుకున్న వారికి గవర్నమెంట్ 25% రాయితీస్తుందని ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సూచించినారు, అదేవిధంగా హెల్ప్ డెస్క్ వచ్చిన వారికి వారి వివరాలు కనుక్కొని, వారి సమస్యను పరిష్కరించి ఎల్ఆర్ఎస్ కట్టే విధంగా చూడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.




## చెరువులో చేపలు మృతి

- వేడికి :ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు

**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం నల్లచెరువులో సోమవారం రాత్రి నుంచి పెద్ద ఎత్తున చేపలు చనిపోతున్నాయి. చెరువు విస్తీర్ణం 229 ఎకరాలు అందులో నీళ్లు 100 ఎకరాలలో విస్తరించి ఉంది. వనపర్తి నియోజకవర్గం లోనే పెద్ద చెరువు నల్ల చెరువు వనపర్తి పట్టణంలో మత్స్యకారులు 450 మంది మత్స్యకార కుటుంబాలు ఈ చెరువుపై ఆధారపడి జీవిస్తున్నారు. గత వర్షాకాల సీజన్ లో లక్ష చేప పిల్లలు వదలడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం కూడా ఒక లక్ష చేప పిల్లలు వదలడం జరిగింది. మొత్తంగా 2 లక్షల చేప పిల్లలు వదలడం జరిగింది. చెరువులో నీళ్లు తగ్గి చేపలు అమ్ముదాము అనుకున్న సందర్భంలో ఈ విధంగా మచ్చ సంపాద మొత్తం చనిపోవడం మత్స్యకార కుటుంబాలకు పెద్ద ఎత్తున ఆర్థికంగా దెబ్బ . మచ్చ సంపద మొత్తం దాదాపుగా 15 లక్షల రూపాయల నుంచి 20 లక్షల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది. ఈ విషయాన్ని వనపర్తి జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ మత్స్య అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లగా వారు వచ్చి పరిశీలించి ఎండాకాలం కాబట్టి ఎండ వేడిమి కి చెరువులో ఆక్సిజన్ శాతం తక్కువయింది. కాబట్టి చెరువులో చేపలు చనిపోతున్నాయి అని వారు తెలియజేయడం జరిగింది. ఆర్థిక సాయం చేయవలసిందిగా ప్రభుత్వ పెద్దలను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని , నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవిని , వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మెగా రెడ్డి ని, రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని మత్స్యకార కుటుంబాలు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య. ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, సంఘం సభ్యులు నందిమల్ల చంద్రమౌళి రంగస్వామి, నాగేంద్రం, దూల రాములు, సూగూరు రాములు, అద్దాల బాలయ్య, కన్వేట బాలస్వామి, రంగం శ్రీను, కృష్ణయ్య, శివుడు , మేఘనాథ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ పట్ల రిజిస్ట్రార్ అవగాహన

**టీ మీడియా ,మార్చి 11,**

**ఆత్మకూరు :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎల్ ఆర్ ఎస్ పథకం పట్ల ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ ప్రకాష్ అవగాహన సదస్సు నిర్వ హించారు. మంగళవారం తమ కార్యాలయంలో స్టాంపుల విక్రేతలకు, దస్తావేజు లేఖరులకు ఎల్ ఆర్ ఎస్ ఉద్దేశ్యాన్ని ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను వివరించారు. పలువురు అడిగిన సందేహాలను నివృత్తి చేసారు. ఈ నెలాఖరు వరకు అధిక సంఖ్యలో చెల్లించుకోవాలని కోరారు.



## విజయం సాధించాలంటే సంకల్పంతో వెళ్ళాలి

- దయానంద్ ముదిరాజ్

**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ స్థానిక బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో హాకీ క్రీడలో శిక్షణ పొందుతున్న వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులను అభినందించిన వనపర్తి నియోజకవర్గ సామాజిక నాయకులు, ప్రజా సేవకులు దయానంద్ ముదిరాజ్. వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పైన కూడా దృష్టి సాగి%శీ%చేలా హాకీ క్రీడలో 50 మంది కి పైగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బొలమోని కుమార్ పాఠశాల జి.హెచ్.ఎం గురు రాజ్ ప్రోత్సాహంతో విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆటే ఊపిరి చదివే లక్ష్యంగా చేసుకుని ఉన్నత లక్ష్యాతో క్రమశిక్షణతో విద్యార్థులందరూ కూడా ఉన్నతమైన క్రీడాకారులుగా రాష్ట్ర , జాతీయ స్థాయిలో రాణించాలంటే ఏకాగ్రత, మనోధైర్యం చాలా అవసరమని తెలిపారు.





## ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు ద్రోహ

- కొమ్ము చెన్నకేశవులు మాదిగ

**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట దగ్గర మంగళవారం రెండవ రోజు కొనసాగుతున్న నిరువధిక దీక్షలు.ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి.ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు. అని కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆరోపించారుగతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం తప్పని అన్నారు .వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అని అన్నారు. గ్రూప్ -1,2,3,ఎచ్డబ్ఓ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు అసమానతల నిర్మూలన పోరాట సమితి కె ఏ న్ పి ఎస్ వనపర్తి జిల్లా కమిటీ మద్దతుగా పూల దండలు వేసి దీక్షను ప్రారంభించారు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈరపాగ గోవిందు మద్దతు తెలిపి సంఘీభావంగా ఎస్సీ వర్గీకరణకు చట్టం వచ్చేంతవరకు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పోరాటంలో భాగస్వామ్యం మద్దతు ఉంటామని తెలిపారు. కార్యక్రమంలోమంద నరసింహ,గంధం గట్టయ్య,మాలపల్లి మన్యం,మాజీ ఎంపిటిసి సభ్యులు సిరివిన్ ,బండారి రాజు , తాటిపాములగోవర్ధన్,సుధాకర్ ,కురుమయ్య ,నాగశేషు ,శ్రీనివాసులు ,వి హెచ్ పి ఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**టీ మీడియా, మార్చి 11 ,మక్తల్ :**
మక్తల్ జనసేననాయకులు డాక్టర్ మణికంఠ ఆధ్వర్యంలో, జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ను మక్తల్ లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మణికంఠ , హన్మంత్ మాట్లాడుతూ, మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరగబోయే 12వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని, మక్తల్ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జనసేన శక్తిని చూపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రామన్ గౌడ్, శ్రీను, అదిశేషులు, మోహన్, భీమేష్, వెంకటేష్, నవీందర్, పాల్గొన్నారు.



## పరామర్శించిన జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :**
రేవెల్లి మండలం చిర్కపల్లి గ్రామం సంబంధించిన పరశురాం కొడుకుని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ నేషనల్ హెడ్ హెల్త్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హైదరాబాద్ లోని నైస్ హాస్పిటల్ కు చేరుకొని చికిత్స పొందుతున్న పరశురాం కొడుకు దగ్గరికి వెళ్లి అక్కడ ఉండే డాక్టర్నిని సంప్రదించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.



## రైతులకు సరైన నష్టపరిహారం ఇప్పిస్తా

**టీ మీడియా, మార్చి 11, మక్తల్:**
కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసర్వే లో భాగంగా మక్తల్ నియోజకవర్గం కట్రెవ్ పల్లి గ్రామంలో భూములు కోల్పోతున్న రైతుల దగ్గర మాట్లాడుతున్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని కనుక రైతులు సర్వేకు సహకరించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## పందుల దోపిడి కేసు చేదించిన పోలీసులు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :**
ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట దగ్గర ఉన్న పందుల దొంగతనానికి పాల్పడిన నిందితులను పోలీసులు చాకచక్యంగా గుర్తించి అదుపులోకి తీసుకోని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు ఫిబ్రవరి 16నన ఆత్మకూరు లోని చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి కింద ఉన్న పందులను నేరస్తులు బింగిదొడ్డి అంజి, మాదిరే మహేష్, నందవరం బాలరాజు లు ముగ్గురు వచ్చి రెక్కి నిర్వహించారు. అక్కడ పందులు ఉన్నట్లు ఎరుకలి భీమన్న, కందేనతి సుంకన్నలకు సమాచారాన్ని చెరవేశారు. తేది. ఫిబ్రవరి 17న నేరస్తులు అందరు కలిసి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. ఎరుకలి సిద్ధప్ప తన బొలెరో వాహనం తీసుకొని సింధానూర్ లో బయలుదేరి మార్గమధ్యలో ఎరుకలి అంజి, ఎరుకలి నాగరాజు ను ఎక్కించుకొని ఎమ్మిగనూర్ కు వచ్చి అక్కడ ఎరుకలి భీమన్న, గుల్లి నాగరాజు, కందేనతి సుంకన్న, మదిరె మహేష్, హొలిగుంది అంజి లు అందరు కలిసి ఆ రోజు రాత్రి అందజ 01:10 గంటల సమయంలో ఆత్మకూరు లోని పందుల షెడ్డు వద్దకు వచ్చి 30 పందులను బొలెరోలో ఎక్కిస్తుండగా పందుల అరుపులు విని పందుల వద్ద కాపలాగా ఉన్న ఇద్దరు వ్యక్తులు నిద్రలోనుండి లేచరు. పందుల వద్దకు వస్తున్న ఇద్దరు వ్యక్తుల పైకి బొలెరో బండిలో వాళ్ళ వెంట తెచుకున్న గాజు సీసాలతో, రాళ్ళతో ఇద్దరి పైకి విసరగా ఇద్దరు వ్యక్తులకు కుడా బలమైన గాయాలు అయినాయి. వారి వద్ద ఉన్న సిల్ ఫోన్ లను గుంజుకొని తీసుకొని పోతూ ఫోన్ లను మార్గమధ్యలో జూరాల డ్యాం లో పడేసి పందులను తీసుకొని సిద్ధప్ప అందరిని ఎమ్మిగనూర్ నందు వదిలిపెట్టి సిద్ధప్ప బెంగుళూరు వెళ్లి 90,000/-రూపాయలకు పందులను అమ్ముకున్నాడు.ఇట్టి నేరస్తులు ఇంతకు ముందు వనపర్తి జిల్లా ఏదుట్ల గ్రామం గోపాల్ పేట మండలం, దొడగుంటపల్లి గ్రామం పెద్దమందడి మండలంలో, గద్వాల జిల్లాలో అలంపూర్, శాంతినగర్, ఐజా, కర్నూల్ జిల్లలో మంత్రాలయం, ఎమ్మిగనూర్, నందవరం మాధవరం, కర్ణాటకలో బళ్ళారి, రాయచూర్, మస్కి, హుబ్లి, సిందనూర్ ఏరియాలలో పందుల దొంగతనం చేసినారు.

## పోలీస్ స్టేషన్‌లో కాళ్లకు బేడీలు

- వెట్టిచాకిరి చేయించిన ఖాకీలు

**టీ మీడియా, మార్చి 11, బోధన్ :** బైక్ చోరీ చేశాడనే అనుమానంతో ఓ యువకుడిపై ఖాకీలు పైశాచికత్వం ప్రదర్శించారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్ పోలీస్ స్టేషన్?లో కాళ్లకు బేడీలు వేసి బంధించి వెట్టిచాకిరి చేయించిన అమానుష ఘటన చోటు చేసుకుంది. అయితే ఆ యువకుడి చేత తాను కూర్చున్న స్థలాన్ని ఓ పోలీసు ఊడిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.



**కమిషనర్ సీరియస్**
కాళ్లకు సంకెళ్లు వేసి పోలీస్?స్టేషన్?లో చీపురుతో ఊడిపించడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. దీనిపై జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్య సీరియస్ అయినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది.

# లిఫ్ట్ వచ్చిందనుకొని డోర్ తీసి లోపలికి వెళ్లిన కమాండెంట్

- బెస్ట్‌మెంట్‌లో పడి మృతి



**టీ మీడియా, మార్చి 11,రాజన్న సిరిసిల్ల:**
కొన్ని సార్లు అస్సలు ఊహించని రీతిలో ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉంటాయి. ఇలా కూడా జరుగుతుందా అన్ని ప్రమాదం జరిగిన తర్వాత షాక్ అయ్యే రీతిలో ఉంటాయి. తాజాగా అలాంటి ప్రమాదం ఒకటి రాజన్న సిరిసిల్లా జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని 17వ పోలీస్ బెటాలియన్ కు చెందిన కమాండెంట్ తోట గంగారాం(58) జిల్లా కేంద్రంలోని ఒక అపార్ట్ మెంట్ లో అర్ధ రాత్రి డిన్నర్ చేసిన తర్వాత లిఫ్ట్ వద్దకు వెళ్లారు. లిఫ్ట్ రాకముందే లిఫ్ట్ వచ్చిందనుకొని డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లడంతో ఆయన కిందపడి, లిఫ్ట్ బెస్‌మెంట్‌లోకి వెళ్లి పడ్డారు.గమనించిన అపార్ట్‌మెంట్ వాసులు ఆయనను అందులోంచి బయటికి తీసి, హుటాహుటిన ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. చాలా ఎత్తు నుంచి ఆయన బెస్‌మెంట్‌లో పడటంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోందు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య రేఖ, ఒక కొడుకు సతీష్ కుమార్, ఇద్దరు కూతుర్లు గౌతమి, మీనల్ ఉన్నారు. గంగారం సొంత ఊరు నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామంగా పోలీసులు తెలిపారు.

# స్టాక్ మార్కెట్లపై ట్రంప్ ఎఫెక్ట్

## రూ.349 లక్షల కోట్లు ఆవిరి

కార్ల విక్రయాలు పడిపోయాయి. గత ఏడాది ఫిబ్రవరితో పోలిస్తే చైనాలోనూ టెస్లా కార్ల అమ్మకాలు సగానికి తగ్గిపోయాయి. జనవరి నెలలో యూరోప్‌లో అమ్మకాలు 45 శాతం పతనమయ్యాయి. ఈ పరిణామాలన్నీ కలిసి టెస్లా షేర్లను పడేస్తున్నాయి.

**ట్రంప్ నిర్ణయాలే ప్రధాన కారణం!**

అమెరికా మార్కెట్ల పతనానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా ట్రంప్ చేస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు,స్టాక్స్ అధిక విలువలు నష్టాలకు కారణమని లాజర్డ్ సీఈఓ పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయని ఆయన చెప్పారు. మార్కెట్లలో అనిశ్చితి కారణంగా అమెరికా మదుపరులు సురక్షితమైన ట్రెజరీ బాండ్లలో.. పెట్టుబడులు పెట్టేందుకుమొగ్గుచూపుతున్నారు. ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశాలను తోసిపుచ్చలేదు. తాను అలాంటి విషయాలను అంచనా వేయడానికి ఇష్టపడనని మాత్రమే చెప్పారు. మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందని ఆయన వ్యాఖ్యలను బట్టి తెలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది. 2025 ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి అమెరికా వృద్ధిరేటు 1.7శాతంగా ఉంటుందని గోల్డ్‌మాన్ శాక్స్ చీఫ్ యూఎస్ ఎకనమిస్ట్ డేవిడ్ మెరికిల్ తెలిపారు. గతంలో ఇది 2.2శాతంగా ఉంటుందని అంచనా వేసి ఇప్పుడు తగ్గించారు. టారిఫ్‌లే ఇందుకు కారణమని ఆయన వివరించారు.

**'ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉంది'**

మార్కెట్లు పతనం అవుతున్నా ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. మాంద్యం భయాలను ఆయన తోసిపుచ్చారు. సుంకాల విషయంలో అస్పష్టత త్వరలో తొలగిపోతుందని వివరించారు. పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిణామాలను బేరీజువేసుకుంటున్న మదుపరులకు ఆయన వ్యాఖ్యలు భరోసా కల్పించలేకపోతున్నాయి.

# 30 ఏళ్ల తర్వాత తల్లిని కలిసిన కుమార్తె

**-పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు**



**టీ మీడియా ,మార్చి11, జగిత్యాల :** రోజురోజుకూ మావోయిస్టుల ప్రాబల్యం తగ్గుతూ వస్తోంది. ఛత్తీస్?గఢ్? పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు లొంగుబాటు సభ్యురాలు వసంతను ఆమె కుమార్తె భవానీ 30 ఏళ్ల తర్వాత కలిశారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన పుసుల రాంరెడ్డి 1979లో పీపుల్స్ వార్‌లో చేరగా, కొంతకాలానికి అరెస్టు కాగా పోలీసులు జైలుకు పంపించారు. ఆయన విడుదలైన తర్వాత కథలాపూర్? మండలం సిరికొండకు చెందిన వసంతను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత రాంరెడ్డి, వసంత ఇద్దరూ పీపుల్‌వార్‌లో చేరి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.వీరికి కుమార్తె జన్మించగా ఆమెను ముంబయిలోని బంధువులకు అప్పగించారు. రాంరెడ్డి ఉత్తర తెలంగాణ స్పెషల్? జోన్? కార్యదర్శి హోదాలో ఉండగా కరీంనగర్ జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం మద్దిమల్ల సమీపంలో 2001లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆ తర్వాత వసంత అలియాస్ శాంతక్క అలియాస్ మమతక్క దండకారణ్యంలోని బస్తర్ డివిజన్ కమిటీ సభ్యురాలిగా కొనసాగుతూ వచ్చారు. అనంతరం అనారోగ్య సమస్యలతో 2024 చివర్లో కాంకేర్ జిల్లా పోలీసులకు పట్టుబడ్డారు.ఆమె అప్పటి నుంచి కాంకేర్ పోలీసుల కస్టడీలోనే ఉంటూ వస్తున్నారు. కుటుంబ సభ్యుల గురించి ఆరా తీసి, తెలంగాణ పోలీసులకు అక్కడి పోలీసులు సమాచారం అందించారు. 3 రోజుల కిందట పోలీసులు ఆమె కుమార్తె భవానీ ఆచూకీ తెలుసుకొని తల్లి గురించి వివరించారు. సోమవారం సాయంత్రం బంధువులతో కలిసి కాంకేర్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న కుమార్తె తన తల్లి వసంతను కలిశారు. భవానీ ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాలలో భర్తతో కలిసి నివాసం ఉంటున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**టీ మీడియా, మార్చి 11, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలుఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు.నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సి రిజర్వేషన్ సాధన నూతన కమిటీ ఎన్నిక



**టీ మీడియా ,మార్చి 11, ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ రిజర్వేషన్ కార్యచరణ నూతన కార్యాచరణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా బోరెల్లి రామును దళిత సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో తీర్మానించి ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కమిటీ గౌరవ అధ్యక్షులు పాపారాయుడు, ఏ కురుమూర్తి, ఏ బాలమన్యం, అజ్జపాగ లక్ష్మణ్, గాలి పంపు శ్రీను, అమాలి వెంకటన్న, దండు శ్రీను, కట్టెలమండి రాజు, టి జానకి రాములు, పండ్ల బుచ్చన్న, పట్నం కురుమూర్తి, గణపురం శ్రీను, పెద్ద ఉషన్, బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు ఈర్లదిన్నె శ్రీను, కోశాధికారి హమాలి అంజి, జాయింట్ సెక్రెటరీ టి చెన్నయ్య, ప్రచార కార్యదర్శి ఏ అశోక్, ప్రధాన కార్యదర్శి బి సిద్దు, కమిటీ సభ్యులు కృష్ణ కుమార్ ఎనుమల కిషోర్, అనిల్, పెద్ద పరమేష్, దండు రామకృష్ణ, చిన్న%అ% పరమేష్, శివకుమార్, పి వేణు, కొండన్న, అమాలి కొండన్న, సిద్దు, కావలి రవికుమార్, వేద ప్రకాష్, మహేష్, మేస్త్రి కురుమన్న, ఇట్టి కార్యక్రమంలో దళిత నాయకులు యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ఫలితాలలో సత్తా చాటిన ఎంవీ రామన్ హై స్కూల్ పూర్వ విద్యార్థి



**టీ మీడియా ,మార్చి 11 ,ఆత్మకూరు:**
అత్యంత ప్రతిష్టాత్మక గ్రూప్ -1 మెయిన్స్ పరీక్ష ఫలితాలలో ఆత్మకూర్ ఎం.వీ రామన్ హై స్కూల్ పూర్వ విద్యార్థి సత్తా చాటారు. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు ఎం. వీ రామన్ హై స్కూల్ లో విద్యనభ్యసించిన మండ్ల పవన్ కుమార్ గ్రూప్ -1 మెయిన్స్ లో రాణించారు. 535 మార్కులకు గాను 510 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామానికి చెందిన మండ్ల వెంకటస్వామి, పుష్ప లత దంపతులు పోలీస్ ఉద్యోగంలో భాగంగా ఆత్మకూర్ లో నివాసం ఉన్నారు. ఈ సందర్భంగా మండ్ల పవన్ కుమార్ నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఎంవీ రామన్ హై స్కూల్లో చదువుకున్నాడు. ఇదిలా ఉండగా గ్రూప్ -1 మెయిన్స్ లో పవన్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరచడం పట్ల ఎం.వీ రామన్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయులు, వాల్మీకి సంఘం నాయకులు మండ్ల రామకృష్ణ మండ్ల విజయ్ మండ్ల శ్రీధర్ శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**టీ మీడియా ,మార్చి 11, రామకృష్ణాపూర్:**
హైద్రాబాద్ పురపాలక శాఖ ఆదేశాల మేరకు మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవము ను పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీ స్థానిక ఠాగూర్ స్టేడియంలో పట్టణ మహిళలకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో పాటల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే పలువురి మహిళలను శాలువాలతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమములో కమిషనర్ జి. రాజు, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ లలిత, డిప్యూటీ ఇంజనీర్ సుమతి ,డాక్టర్ మానస, పట్టణ మహిళలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ



**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :**
జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ తరుపున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా అలే శ్రీనివాసులు అల్వాల గ్రామం, పెద్దమందడి మండల్ నందు పూరి గుడిసె మంటల్లో కాలిపోయి రోడ్డున పడ్డ కుటుంబాన్ని సందర్శించి వారికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ వారికి మనోధైర్యం తెలుపుతూ వారికి రెడ్ క్రాస్ తరపున కిరణం సరుకులు, వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, అహ్మద్ రెడ్ క్రాస్ మేనేజింగ్ నెంబర్, రవికుమార్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి

# గ్రీన్ ఛానల్‌లో నిధులు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**4 విడతలలో విడుదల**

**టీ మీడియా ,మార్చి11, వైరా:**
ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, వైరా మండలం పుణ్యపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులైన దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ10 సంవత్సరాలు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు.ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు అదనపు ఇండ్లు మంజూరు సైతం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదలకు 4 విడతల్లో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో సొంత ఇండ్లు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని జనవరి 26న రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌసింగ్ పిడి బి. శ్రీనివాసరావు,జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వైరా మండల తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డులు ప్రధానం

**- విధివిధానాలు ఖరారు**



**టీ మీడియా ,మార్చి11, హైదరాబాద్ బ్యూరో :** తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 2014 నుంచి 2023 వరకూ ఒక్కో సంవత్సరానికి ఉత్తమ చలన చిత్రానికి అవార్డు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. గద్దర్? అవార్డులకు సంబంధించిన విధి విధానాలను తాజాగా ఖరారు చేసింది. మార్చి 13వ తేదీ నుంచి గద్దర్? అవార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనుంది.నటీనటులు, సాంకేతిక నిపుణులతో పాటు, జాతీయ సమైక్యత చిత్రం, ఫీచర్ ఫిల్మ్, బాలల చలనచిత్రం విభాగం, హెరిటేజ్, పర్యావరణం, చరిత్రపై తీసే చిత్రాలకు పురస్కారాలు అందజేయనున్నారు. యానిమేషన్ ఫిల్మ్, తొలి ఫీచర్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్ విభాగాల్లోనూ గద్దర్? అవార్డును ప్రదానం చేయనున్నారు. తెలుగు సినిమాపై విశ్లేషణాత్మక వ్యాసాలు, పుస్తకాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ గద్దర్? అవార్డును ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. కాంతారావు, పైడి జయరాజ్, ఎం.ప్రభాకర్ రెడ్డి పేర్లతో అవార్డులు కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది.

**ఉగాది నుంచి గద్దర్ అవార్డులు**

కళాకారులను, వాగ్గేయకారులను తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తూనే ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఈ నెల 2 హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భక్త రామదాసు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. గానం అనేది అందరికీ వచ్చే భాగ్యం కాదన్న భట్టి విక్రమార్క మధుర గాయకులుగా ఉన్నందుకు గర్వపడాలని అన్నారు. ఉగాదికి గద్దర్ పేరిట ప్రభుత్వం సినీ కళాకారులకు ఇవ్వాలని సంకల్పించిదని ఆయన తెలిపారు. అనంతరం తెలంగాణ సంగీత నాటక అకాడమీ వారు మల్లు భట్టి విక్రమార్కతో సహా మంత్రులను సన్మానించారు.


# బిహార్‌లో భారీ దోపిడి

**- రూ.25 కోట్లు ఆభరణాలు చోరీ**




**టీ మీడియా ,మార్చి11, భోజ్‌పుర్ :** బిహార్‌లో సినీఫక్కీలో బంగారు నగల చోరీ జరిగింది. ఎనిమిది మంది సాయుధులు భోజ్‌పుర్ జిల్లా ఆరా పట్టణంలోని తనిష్క్ బంగారు నగల షోరూంలోకి ప్రవేశించి సిబ్బందిపై తుపాకీ గురిపెట్టి రూ.25 కోట్ల విలువైన ఆభరణాలను ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం 10 గంటలకు షోరూమ్‌ను తెరవగా ఎనిమిది మంది దుండగులు తుపాకులతో లోనికి ప్రవేశించారు. భద్రతా సిబ్బంది వద్ద ఉన్న తుపాకీని స్వాధీనం చేసుకొని షోరూంను మూసివేశారు. అనంతరం తమ వద్దనున్న ఆయుధాలతో షోరూం సిబ్బందిని దుండగులు బెదిరించారు. షోరూం సిబ్బంది మొత్తాన్ని ఒక చోట ఉంచి అల్మరాలు, పెట్టెల్లో ఉన్న నగలను మొత్తం దోచుకున్నారు. ఈ సమయంలో షోరూం సిబ్బంది ఒకరు రాగా దుండగులు అతడిపై దాడి చేశారు. ఈ దృశ్యాలన్నీ షోరూంలోని సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి.దుండగులు నగలతో ఉడాయించగానే షోరూం సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం ఖాకీలు వారిని వెంబడించారు. ఈ క్రమంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు నిందితులు గాయపడ్డారు. వారిని అరెస్టు చేసిన పోలీసులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సుమారు రూ.25 కోట్ల విలువైన బంగారం ఆభరణాలు చోరీకి గురయ్యాయని షోరూం మేనేజర్ తెలిపారు. దుండగులు ఎత్తుకెళ్లిన వాటిలో గోల్డ్ చైన్లు, నెక్లెస్‌లు, వజ్రాభరణాలు ఉన్నాయని చెప్పారు. నిందితులు తుపాకులతో కొట్టడం వల్ల తమ సిబ్బంది ఇద్దరు గాయపడ్డారని వెల్లడించారు. దొంగతనానికి 8 నుంచి 9 మంది వచ్చారని చెప్పిన ఆయన వారిలో కొంత మంది తమ సిబ్బంది వద్ద ఉండగా మరికొందరు నగలను లూటీ చేశారని చెప్పారు. దోపిడీ జరిగిన సమయంలో షోరూంలో 25 మంది సిబ్బంది ఉన్నారని మేనేజర్ తెలిపారు.దోపిడి ఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలు విడుదల



**టీ మీడియా ,మార్చి11, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్రంలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబరు 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించిన సంగతి విదితమే. తాజాగా అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్స్ జాబితా, ఫైనల్ 'కీ'ని టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ లో విడుదల చేశారు.ఫలితాల కోసం ఈ లింకుపై క్లిక్ చేయగలరు.. **https://www.tspsc.gov.in** ఈ పరీక్ష కోసం 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, దాదాపు సగం మంది మాత్రమే హాజరయ్యారు. గ్రూప్-2 టాపర్‌కు అత్యధికంగా 447 మార్కులు వచ్చినట్లు కమిషన్ తెలిపింది. మార్కులతోపాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్స్‌ను కూడా వెబ్ సైట్ లో కమిషన్ అందుబాటులో ఉంచింది. ఇక గ్రూప్ 2 ఫైనల్ ఆన్సర్ కీతో పాటు టాపర్స్ లిస్ట్‌ను కూడా టీజీపీఎస్సీ అధికారులు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీజీపీఎస్సీ 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి సంబంధించి గత ఏడాది డిసెంబరు 15, 16 తేదీల్లో 368 కేంద్రాల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల ప్రాథమిక ఆన్సర్ 'కీ'ని టీజీపీఎస్సీ ఈ ఏడాది జనవరి నెలలో 17వ తేదీన విడుదల చేసింది. ఆన్సర్ కీ అభ్యంతరాలను జనవరి 22 వరకు స్వీకరించింది. ఇక తుది ఆన్సర్ కీ రూపొందించిన కమిషన్ తాజాగా ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్ 2 పరీక్షలను మొత్తం 4 పేపర్లకు రెండు రోజుల పాటు జరిగాయి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకుంటే పరీక్షకు మాత్రం కేవలం 45.57 శాతమే హాజరయ్యారు. అంటే దాదాపు రెండున్నర లక్షల మంది మాత్రమే అభ్యర్థులు పరీక్ష రాశారు. అప్పటి నుండి అభ్యర్థులు ఫలితాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు.

# పైకే గేటెడ్ కమ్యూనిటీలు

- లోపల 'ఛీ' అనిపించే పనులే
- కొన్ని వ్యభిచారాలకు అడ్డా



**టి మీడియా, మార్చి 11, హైదరాబాద్ బ్యూరో:**
నలుదిక్కులా ఆకాశాన్ని తాకే భవంతులు. ఇంకోచోట విదేశాలను తలపించే అందమైన విల్లాలు. ఇల్లు కొనాలంటే రూ.కోట్లే. సంపన్నులు, ఉన్నతవర్గాలకే పరిమితమనుకుని సామాన్యులు అడుగుపెట్టాలంటే ఆలోచించే వాతావరణం. ఇదంతా పైకి కనిపించే ముసుగు. లోపలికి వెళ్లి చూస్తే ఆర్థిక నేరగాళ్లు, అంతర్రాష్ట్ర ముఠా సభ్యులకు ఆవాసం. వీటికి తోడు డ్రగ్స్ పార్టీలు, విదేశీ యువతులతో వ్యభిచారం, వారాంతాల్లో పేకాట డెన్‌లు. ఇదీ రాజధానిలో కొన్ని గేటెడ్ కమ్యూనిటీల పరిస్థితి. నగరంలోని కొన్ని గేటెడ్ కమ్యూనిటీలు నేరగాళ్లకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. వివిధ కేసుల్లో పరారీలో ఉన్న నిందితులు అజ్ఞాతంలో ఉండేందుకు విల్లా, ఫ్లాట్లు అద్దెకు తీసుకుని తిష్ఠ వేస్తున్నారు.

**వ్యభిచారం, పేటకా డెన్‌లు**

కట్టుదిట్టమైన భద్రత గేటెడ్? కమ్యూనిటీల్లో ఉంటుంది. లోనికి ఎవరైనా ప్రవేశించాలంటే తప్పకుండా యజమాని అనుమతి ఉండాలి. దీన్నే నేరగాళ్లు అవకాశంగా తీసుకుని, అజ్ఞాతంలో ఉండేందుకు అద్దె ఎంతైనా చెల్లించి నకిలీ గుర్తింపులతో ఉంటున్నారు. ఈ గేటెడ్? కమ్యూనిటీల్లో దాదాపు 70 శాతం మంది అద్దెకు ఉంటున్న వారే. వీరు స్థిర నివాసం కాకుండా వారాంతాల్లో స్నేహితులతో సరదాగా గడిపేందుకు, పార్టీలు చేసుకోవడానికి వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కొన్నిసార్లు వ్యభిచారం కూడా జరుగుతోందని తెలిపారు.

**పోలీసులకూ సవాల్**

గేటెడ్? కమ్యూనిటీల్లో ఉండే నేరగాళ్లను పట్టుకోవడం పోలీసులకూ సవాలుగా మారుతోంది. అక్కడికి వారు వెళితే భద్రతా సిబ్బంది గేటు వద్దే ఆపేస్తారు. కొందరు నేరగాళ్లు భద్రతా సిబ్బందిని మచ్చిక చేసుకొని కొత్తవారు, పోలీసులు వచ్చినా తెలిసేలా చూసుకుంటున్నారు. మరికొన్ని గేటెడ్? కమ్యూనిటీల్లో లిఫ్టులు యజమానులు, అతిథులు, మెయింటెనెన్స్? సిబ్బందికి వేర్వేరుగా ఉంటాయి. పోలీసులు సర్వీస్? లిఫ్టుల్లో వెళ్లాల్సి ఉండగా, గేటు దగ్గర సిబ్బంది అడ్డగింత, లిఫ్టుల దగ్గర జాప్యం, ఫ్లాటు కనుక్కొనేలోపు నిందితులు అక్కడి నుంచి జారుకుంటున్నారు.


**పరువు పోతుందని సైలెంట్‌గా**

కొన్ని గేటెడ్ కమ్యూనిటీల సంఘాల పరిస్థితి చూస్తే కక్కలేక, మింగలేక అన్నట్లుగా మారుతోంది. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలుస్తున్నా ప్రతిష్ఠ ఎక్కడ దెబ్బతింటుందోనని బయటకు చెప్పడం లేదు. ఐటీ కారిడార్?లో ఉండే ఓ గేటెడ్? కమ్యూనిటీ దగ్గర వారానికి కనీసం రెండు, మూడు ఆందోళనలు అయినా జరుగుతుంటాయి.

**జరిగిన కొన్ని సంఘటనలు**

రాయదుర్గం ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి ఒడిశాకు చెందిన ఓ మహిళకు డబ్బులు ఆశ చూపి సరోగసి కోసం ఒప్పించి గేటెడ్? కమ్యూనిటీకి తీసుకొచ్చాడు. ఆమెను తన ఇంట్లో ఉంచాడు. సరోగసి ఇష్టం లేని వివాహిత పారిపోయే క్రమంలో అపార్టుమెంట్ మీద నుంచి కిందపడి మరణించింది. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మాదాపూర్? విఠల్?రావునగర్?లోని ఒక అపార్టుమెంట్ల సముదాయంలో టీజీ న్యాబ్? సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో డ్రగ్స్? పార్టీ గుట్టు రట్టు అయింది. ఈ కేసులో సినీ పరిశ్రమకు చెందిన కొందరు చిక్కారు. ఘట్?కేసర్ పరిధిలోని కాచవాణి సింగారం గ్రామంలోని గేటెడ్? కమ్యూనిటీలో విల్లాను నలుగురు అద్దెకు తీసుకొని ఆల్ప్రాజోలం తయారు చేశారు. ఈ విషయం ఆబ్కారీ శాఖ అధికారుల తనిఖీల్లో బయటపడింది.
గచ్చిబౌలిలోని పబ్బు దగ్గర పోలీసులపై జరిపిన కాల్పుల్లో పట్టుబడ్డ ప్రభాకర్? గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్?లో ఓ గేటెడ్? కమ్యూనిటీలోని ఫ్లాటులో ఉండటం ఆశ్చర్యపరిచింది. 80కి పైగా చోరీలు చేసిన నిందితుడి ఫ్లాట్?లో మూడు దేశవాళీ తుపాకులు, 450 తూటాలు సైతం దొరికాయి. ఆ వ్యక్తి ఏడాదిన్నర కాలంగా ఉంటున్నా స్థానికులు ఎవరూ గుర్తించలేకపోయారు.

# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా స్టాలిన్ పోరు



బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకె శివకుమారర్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు, ఏపీ మాజీ సీఎం జగన్మోహన రెడ్డి, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు స్వయంగా లేఖలు రాశారు స్టాలిన్. వీటిని తమ మంత్రులకు ఇచ్చి ఆయా రాష్ట్రాల సీఎంలను నేరుగా ఆహ్వానించమని చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించేందుకు మార్చి 22న నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని వారందరినీ కోరాలని సూచించారు.

**మంత్రుల ద్వారా ఆహ్వానం**

తమిళనాడు పరిశ్రమల మంత్రి డీఆర్‌పీ రాజా నేతృత్వంలోని బృందం మార్చి 11న ఒడిశాకు వెళ్లి బిజు జనతాదళ్ నేత, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు లేఖను అందించింది. మార్చి 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించింది.తమిళనాడు అటవీ మంత్రి పొన్ముడి, ఎంపీ అబ్దుల్లా నేతృత్వంలోని బృందం బుధవారం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, ఉపముఖ్యమంత్రి డీకె శివకుమార్‌ను కలువనుంది.మరుసటి రోజు తమిళనాడు మున్సిపల్ పరిపాలన మంత్రి కె.ఎన్.నెహ్రూ, ఎంపీ ఎన్.ఆర్.ఇళంగో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆహ్వాన లేఖలు అందించనున్నారు.తమిళనాడు సమాచార, సాంకేతిక మంత్రి పీ.టీ.ఆర్ పళనివేల్ రాజన్ నేతృత్వంలోని బృందం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను కలిసి ఆహ్వానించనుంది. డీఎంకే నాయకురాలు కనిమొళి నేతృత్వంలోని బృందం బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానించనుంది.